14 71459

# మనసు ఉంగరాల్లో

గోవిందరాజు సీతాదేవి

సాయంకాలం అయిదున్నర గంటలయింది. గిరిజ ఆఫీసులో నించి బైటకి వచ్చింది. అంతవరకూ ఫెళ్ళున కాసిన ఎండ ఎక్కడికి పోయిందో ఆకాశం అంతా మబ్బు పట్టివుంది.

రెండడుగులు వేసిందోలేదో వర్షం ప్రారంభమైంది. క్షణాల్లోనే అది పెద్దది అయిపోయింది. అరఫర్లాంగు నడిస్తే కానీ సిటీ బస్ స్టాపు చేరుకోలేని గిరిజ విసుగ్గా అనుకుంది "దిక్కుమాలిన వర్షం ఇప్పుడే రావాలా"

గిరిజ తడిసిపోయింది. బస్‌స్టాండుకి వెళ్ళాలి. బస్‌కోసం వెయిట్ చేయాలి. తడిసిన బట్టలవైపు చూసుకుంటూనే నడకవేగం హెచ్చించింది.



బస్‌స్టాపులో అప్పటికి చాలామంది ప్రయాణీకులున్నారు. పావుగంట అర్ధగంట వెయిట్ చేసినా ఒక్క బస్సూ రాలేదు. వచ్చే సూచనలూ లేవు. వచ్చినా ఇక్కడ ఆగుతుందన్న నమ్మకమూ లేదు.

ఇంటికి వెళ్ళిపోవాలి. ఎలా! త్వరగా ఇల్లు చేరాలి ఎలా? ఆటోలు లేవు. రిక్షాలు లేవు. ఉదయం తొమ్మిదిన్నరకి ఇల్లు వదిలింది. వెళ్ళిపోవాలి. ఎలా ఎలా! ఆతురత పడిపోసాగింది గిరిజ. ఇంతలో ఓ బస్ రానూ వచ్చింది ఆగకుండా వెళ్ళనూ వెళ్ళింది. దీర్ఘంగా నిట్టూరుస్తున్న గిరిజకి దూరం నించివస్తూన్న 'మారుతి' కారు కన్పించింది. అంతే రోడ్డు మధ్యగా వస్తూ రెండు చేతులూ ఆపమన్నట్లుగా వూపసాగింది. తమ ఎదురింటి మేడవారిదా కారని ఇట్టే గుర్తించి మరీ ముందుకు వచ్చింది. మేడ యజమాని హరిగోపాల్ డ్రైవ్ చేస్తున్నాడు. ఆయన పక్కనే కూర్చుంది ఆయన సతీమణి స్వరూప. స్వరూప చాలా అందగత్తె. అందానికి తగ్గట్లు అలంకరణ కూడా ప్రత్యేక పద్ధతిలో చూసేవారిని ఇట్టే ఆకర్షించేలా వుంటుంది. ఆవిడ మాటతీరు కూడా ప్రత్యేకంగానే వుంటుంది. తగ్గుస్వరంలో గమత్తుగా వుంటుంది. ఆ భార్యాభర్తల జంట చూడముచ్చటగా వుంటుంది అనుకుంటుంది గిరిజ.

ఇంటికి వెళ్ళాలనే తొందరలో అనారోగ్యురాలైన కూతురు ఒంటరిగా వుందన్న ఆరాటంలో ఆ శ్రీమంతుల కారు ఆపమని అడిగే అర్హత తనకి వుందా! లేదా! అని ఆలోచించలేదు గిరిజ. హరిగోపాల్ కారు స్లో చేసాడు. అయినా అది కాస్తముందుకే వెళ్ళి ఆగింది. గిరిజ ఆనందపడిపోతూ చెప్పులు జారిపోయేది కూడా చూడకుండా పరుగెత్తింది.

"మా కారుని ఆపమనటానికి నీకెన్ని గుండెలు" అన్నట్లుగా వురిమి చూసింది స్వరూప.

గిరిజ టక్కున ఆగిపోయింది. తన వెనుక నుండి పరుగెత్తుకొచ్చిన ఓ పదహారేళ్ళ అమ్మాయి గభాలున కారుడోర్ తీసుకుని లోపల కూర్చుంది. అంతే కారు వెళ్లిపోయింది.

...భోరువ వస్తూన్న ఏడుపుని ఎంతో ...పెద ఆపుకుంది. "సిస్టర్ మీ-కభ్యంతరం ...తే చెప్పండి. నేను మీ ఇంటి దగ్గర ...దింపుతాను" ఓ ఇరవై ఏళ్ళ ముస్లిమ్ యువకుడు స్కూటర్ ఆపి మర్యాదపూర్వకంగా అడిగాడు. గిరిజ కళ్ళలో నీళ్లు జలజలా రాలాయి. 'థాంక్స్' అంటూ అతను స్కూటర్ స్టార్టు చేయగానే ఎక్కికూర్చుని అడ్రెస్ చెప్పింది. ఆమె చెప్పినట్లుగానే అతను తీసుకువెళ్లాడు. స్కూటర్ దిగి అతనికి మరీ మరీ కృతజ్ఞతలు చెప్పింది. 'టీ' తీసుకుందురుగాని రండి అంది. 'ఒద్దమ్మా పనివుంది' అతను వెళ్ళిపోయాడు.

గిరిజ దీర్ఘంగా నిట్టూర్చి తాళం తీసి తలుపులు తెరిచి 'పాపా ఎలా వున్నావు తల్లీ' అంది లైటువేస్తూ కూతురు పడుకున్న మంచం దగ్గరగా వచ్చింది.

"అమ్మా... నన్ను... చీమలు కుట్టేస్తున్నాయమ్మా..." "చీమలా... ఎక్కడ" చప్పున పాపని లేవనెత్తబోయింది. "ఒద్దమ్మా... ఎత్తుకోకు. దొడ్డికెళ్ళాను... రెండుసార్లు..." నాలుగేళ్ళపాప ఏడుపు స్వరంతో అంది.

గిరిజకి వుప్పెనలా దుఃఖం ముంచుకొచ్చింది. చకచకా పక్కబట్టలు మార్చి పాపని తడిబట్టతో తుడిచి



## కథలపోటీలో కన్సొలేషన్ బహుమతి
## రూ.500/- పొందిన కథ

కన్పించినంతవరకూ ఎ్రరచీమలని ఏరి పారేసి కూతుర్ని గుండెలకి హత్తుకుంది.

పాప తల్లిగుండెలదగ్గర వెక్కి్ళ్ళు పెడుతూ వుంది.

గిరిజ కళ్ళు ధారాపాతంగా వర్షించసాగాయి. కూతురివైపు తదేకంగా చూస్తూ అనుకోసాగింది. ఏమిటీ దురదృష్టం. చం్రదబింబంలాంటి ముఖం, బంగారు రంగులాంటి శరీరపురంగు, పెద్ద కళ్ళు చురుకైన ముఖంతో పుట్టిన ఈ పాపని చూసుకుని పురిటినెప్పుల బాధని అప్పుడే మరిచిపోయి ఎంత గర్వపడింది. ఈ అందమైన పాపని చూసుకుని తన భర్త గోపీ ఎంత మురిసిపోయాడు. నాలుగునెలలు జరిగిన తర్వాతగానీ పాప చేతులూ కాళ్ళూ మెడా నడుమూ సరిగా పని చేయడంలేదని తెలియలేదు. ఇదేమిటీ అని ఆరాటపడిపోతూ డాక్టర్ దగ్గరకి తీసుకవెళ్ళారు. ఆయన ఆరునెలలు మందిచ్చినా ఏం ప్రయోజనం కన్పించక డాక్టర్‌ని మార్చారు. ఆ డాక్టర్‌నీ మార్చారు. ఇద్దరూ శెలవు పెట్టేసారు. ఎన్నినెలలో ని్రదాహారాలు లేకుండా పిచ్చివాళ్ళలా ప్రతి డాక్టర్ దగ్గరకీ వెళ్ళారు. ఎంత డబ్బు అయినా వెనకాడలేదు. అప్పుచేసారు. అయినా పాపకి ఏ మా్రతం నయం కాలేదు. వూహ తెలుస్తోంది. తనతోటి పిల్లల్లా తను లేను అన్నది గ్రహించగల్గుతోంది. ఏడుస్తోంది. అయినా భార్యా భర్తలు ఏం చేయలేకపోయారు. ఇద్దరివీ కంపెనీల్లో ఉద్యోగాలే. గిరిజ తొమ్మిదింటికి వెళ్ళి ఆరుగంటలకి ఇల్లు చేరుతుంది. గోపీకి షిఫ్ట్ 'డ్యూటీ' ఇద్దరూ టైపిస్టులే. అయినా తమ ఖర్చులని ఎంతో పొదుపుగా వాడుకుని పిల్ల ఆరోగ్యంకోసం డబ్బు ఖర్చుపెడుతున్నారు. ఆఫీసుకి వెళ్ళేప్పుడు పాపకి కావాల్సినవి ఇచ్చి ఇల్లు బైట తాళం వేసి వెడుతుంది. ఆఫీసులో అయిదున్నర అయిందంటే చాలు ఇంటికి రెక్కలు కట్టుకువాలాలని గిరిజ మనసు తహతహలాడుతుంది. ఇలా కాస్త ఆలస్యంగా వచ్చినప్పుడు కూతురు స్థితిని చూస్తే గుండె బరువెక్కుతుంది.

తన కడుపున పుట్టిన పాపానికా పాప ఇలా అయింది! తను చేసిన తప్పేమిటి! మేనమామను పెళ్లాడటం ఒక్కటే తను చేసినతప్పు. తన తల్లి మేనమామనే పెళ్ళాడింది. తన పినతల్లి కూతురు తన స్నేహితుల్లో కొందరు మేనమామలని పెళ్ళాడారు. వారికిలాంటి సంతానం కలగలేదే. పిల్లాజల్లాతో హాయిగా ఆనందంగా కాపురాలు చేసుకుంటున్నారు. మరి తన కెందుకింత దురదృష్టం. భగవాన్ తెలియక చేసిన తప్పుకి నన్ను శిక్షించు. పాపని ఆరోగ్యవంతురాలిని చెయ్యి. గిరిజ మనసులోనే దేవుడిని ప్రార్థించ సాగింది. 'అమ్మా ఇంకా కుడుతున్నాయి చీమలు' పాప మాటకి ఆలోచనల్లోంచి బైటపడింది. ఒళ్ళంతా కళ్ళు చేసుకుని చూస్తే వీపుని పట్టుకున్న చీమ కన్పించింది. దాన్ని లాగిపారేసింది.

"అమ్మా.... నేను దులుపుకోలేను కదా అని అవి తెగ కరిచేశాయమ్మా నాకేమో బాధకి ఏడుపొచ్చేసింది. బిగ్గరగా అరిచేసాను. అప్పుడేమో పక్కింటి బాబిగాడు కిటికీ దగ్గరకి వచ్చి నా ఏడుపును ఘాసి వెక్కిరించి చిన్న చిన్న రాళ్ళు విసిరాడమ్మా అవన్నీ నాకు తగిలాయి"

"అయ్యో అలాగా... వుండు వాడిపని చెప్తాను."

గిరిజ కోపంతో లేవబోయింది. "వాళ్ళూ... సినిమాకిపోయారమ్మా... నా కేకలకి పక్కింటి అత్తవచ్చి బాబిగాడిని భాగా కొట్టి చెవులు మెలేసి లాక్కువెళ్ళిందమ్మా. అయినా నాకు ఏడుపొచ్చేసింది. అమ్మా నువ్వు నన్ను వదిలి ఆఫీసుకెళ్ళ కమ్మా" పాప తన బాధని తల్లిదగ్గర వెళ్ళబోస్తూ వుంది.

'అలాగే వెళ్ళను' అని అనలేకపోతూ వుంది. కూతురికి మాట ఇచ్చినా తను ఆ మాట నిలుపుకోలేదని గిరిజకి తెల్సు. తను ఇంట్లో వుండటం పాపకి అవసరం. కంపెనీ వాళ్ళు ఇచ్చే డబ్బు తనకి మరీ అవసరం. ఈ చిక్కుముడి విడివడేలా లేదు. ఒకసారి ఎండగానే వుందన్న వుద్దేశ్యంతో పాప మంచం దగ్గరున్న కిటికీ తలుపు తెరిచి వెళ్ళింది తను ఆఫీసుకి. హఠాత్తుగా వర్షం వచ్చి కిటికీలోంచి జల్లు కొట్టి పాప పూర్తిగా తడిసిపోయింది. తను వచ్చేసరికి తడి పక్కబట్టల్లో గజగజా వణికిపోతూవుంది. లేవలేని అశక్తత వల్ల కూతురు ఎంత శిక్ష అనుభవిస్తోందో గ్రహించిన గిరిజ గుండె బద్దలయేలా ఏడ్చింది. పాపకి వానలో తడవడం వల్ల జలుబూ జ్వరం వచ్చింది. ఇలా ఎన్నో రోగాలు వస్తున్నాయి. అప్పుడు తమలో ఒకరు శలవు పెట్టక తప్పదు. డాక్టర్‌ల చుట్టూ తిరగకా తప్పదు. ప్రవేటు కంపెనీ కావడంవల్ల జీతం నష్టమూ తప్పదు. ఇలా కానప్పుడు ఆఫీసునుండి అలసిపోయి వస్తే ఇక్కడ కూతురిని చూసేసరికి వున్న శక్తి పూర్తిగా పోతుంది. ఇలా ఒక్కరోజు కాదు ఒకనెల కాదు సంవత్సరాలు గడుస్తున్నా 'మార్పు' అనేది దొరకడంలేదు. ఇవన్నీ ఆలోచిస్తూంటే 'గిరిజకి భవిష్యత్' భయంకరంగా కన్పిస్తూ వుంటుంది అయినా కూతుర్ని డాక్టర్‌లకి చూపడం మానలేదు.

ఏ కొత్త డాక్టరు వూళ్ళోకి వచ్చినట్లు తెల్సినా కూతురు జబ్బు నయం చేయగలడేమో అని తీసుకువెళ్ళడం చూపించడం ఆయన చెప్పేమందులు వాడి చూడటం. జబ్బు నయం కాకపోగా కొత్త బాధలు కల్గడం అప్పులు మిగలడం ఇదీ గిరిజ సంసారస్థితి. అయినా ఎక్కడో మనసులో 'ఆశ' తన కూతురి కీళ్ళవాతం నయం అవుతుందనీ అందరి పిల్లల్లా స్కూలుకి వెళ్లి చదువుకుంటూ గంతులు వేస్తూ ఆటలాడగలదనీ.

సైన్స్ ఎంతో అభివృద్ధి చెందిన ఈ కాలంలో కూడా మందులు లేని జబ్బులు వున్నాయంటే ఆశ్చర్యపోతూ వుంటుంది గిరిజ.

"అమ్మా... అమ్మా" కూతురు పిలుపుకి గిరిజ ఆలోచనల్లోనించి తెప్పరిల్లింది.

"నీ తడి చీరె... తడి చీరెకి చలి వేస్తోంది నాకు"

అప్పటికి గుర్తువచ్చింది. తను తడి చీరె మార్చలేదని. పాపని పొడి బట్టలు వేసి పడుకోబెట్టి వేడిపాలు పట్టి అప్పుడు మార్చుకుంది బట్టలు. చకచకా వేడి 'టీ' చేసుకుని తాగి వంటపూర్తి చేసుకుని ముందుగదిలోకి వచ్చింది. పాప ని్రదపోతూ వుంది. 'షిఫ్ట్ పనిలోకి వెళ్ళిన భర్త రా్రతి తొమ్మిది గంటలయితే కానీ ఇల్లు చేరడు. గడియారంలోకి చూసింది. ఏడు గంటలు దాటింది. కిటికీ దగ్గరకి వచ్చి కూర్చుంది. ఎదిరింటి మేడలో దీపాలు వెలుగుతూన్నాయి. టి.వీలో ఏదో సంగీతం విన్పిస్తోంది.

స్వరూప అయిదేళ్ళ కూతుర్ని ముద్దులాడుతూ కన్పించింది. ఆ పాప అందాల బొమ్మలా వుంటుంది రంగురంగుల ్రఫాకుల్లో చూడముచ్చటగా ఛంగ్ ఛంగ్‌న గెంతుతూ తల్లిదం్రడులని మురిపిస్తూ వుంటుంది. ఆ పిల్లని చూస్తే గిరిజకీ ముచ్చటే. అయిదులక్షల ఆస్తికే అధిపతురాలు స్వరూప. ఒకే ఒక్క కూతురు.



నవ్వు

"అప్పగింతల సమయంలో పెళ్ళి కూతుర్తోసహా అందరూ ఏడుస్తోంటే.. పెళ్ళి కొడుకేమిటి నాన్నా.. అలా నవ్వుతున్నాడు?" పదేళ్ళ కొడుకు అడిగాడు తన తం్రడిని.

"ఈ కాసేపయినా నవ్వనివ్వరా నాయనా! రేపటి నుండి జీవితాంతం ఏడుపు తప్పదు" తనయుడి సందేహాన్ని తీర్చాడు ఆ తం్రడి.

—జోకర్ (హైదరాబాద్)



